విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, అక్టోబరు 2025

ప్రధాని పర్యటనను వ్యతిరేకించండి

- వెనుకబడిన సీమకు ఏం చేశారో చెప్పాలి
- రైతుల పంటలను ధ్వంసం చేస్తూ సభ ఏర్పాట్లపై ఆగ్రహం
- సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల: అన్ని రంగాలలో వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ఏం చేశారో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పాలని నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సమయంలో వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి మొండి చేయి చూపిన మోడీ కర్నూలు పర్యటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సాయి సదన్ నందు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ కోసం కర్నూల్ సమీపంలోని రాగ మయూరి చుట్టుపక్కల రైతులు సాగు పంటలను ధ్వంసం చేస్తూ350 ఎకరాలలో పార్కింగ్, 60 ఎకరాలలో సభ కోసం రూ.350 కోట్ల వ్యయంతోఏర్పాట్లు చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. సభ నిర్వహించుకోవాలంటే కర్నూల్‌లోనే పెద్దపెద్ద స్టేడియాలు, కాలేజీ గ్రౌండ్‌లు, బహిరంగ స్థలాలు ఉన్నాయని తెలిపారు. ఏపీకి ఏమి చేయని మోడీ సభకు కూటమి ప్రభుత్వ పెద్దలు సాగిల్ల పడడం ఆశ్చర్యం కలిగిస్తున్నారు. ఉమ్మడి కర్నూల్ జిల్లాలో విండ్, సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం పచ్చని సాగు పొలాలను రైతుల నుండి బలవంతంగా తీసుకుని కార్పొరేటర్ రంగాలకు అప్పగిస్తూ రైతులకు ద్రోహం చేస్తున్నారన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పి గాలికి వదిలేసారన్నారు. జాతీయ రహదారిలో భాగంగా కృష్ణా నదిపై తీగల వంతెన వద్దని బ్యారేజ్ బ్రిడ్జి కట్టాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్న కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. పర్యటనలో భాగంగా శ్రీశైలం దర్శనానికి వస్తున్న ప్రధాని మోడీ శ్రీశైలానికి నాలుగు జిల్లాలను కలిపే విధంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉల్లి,టమేటా, మొక్కజొన్న, అరటి తదితర పంటలను సాగు తీవ్రంగా నష్టపోయిన రైతులను గాలికి వదిలేసి మోడీ పర్యటనకు వందల కోట్లు వ్యయం చేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని మండిపడ్డారు. ప్రధాని మోడీ పర్యటనను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఐ తరుపున నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మహేష్, సంజీవులు, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర – ప్యాపిలి : ఈనెల 16న కర్నూలులో జరిగే సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజర వుతున్నారని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆయన అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో టీడీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకులు ప్రతి గ్రామంలో ఈనెల 16న కర్నూలులో జరిగే బహిరంగ సభకు గ్రామ ప్రజలను పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చేటట్లు ప్రతి ఒక్కరు తమ వంతు కృషిచేసి సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ప్రజలకు బస్సులు ఏర్పాటు చేశామని అంతేకాకుండా వారికి భోజన వసతి కూడా కల్పించామని వారికి ఆయన అన్నారు. అనంతరం డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని నాని బీసీలను అసభ్యకరంగా మాట్లాడారని బీసీలను నిర్లక్ష్యంగా మాట్లాడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని బీసీల జోలికి వస్తే తాట తీస్తామని ఆయన హెచ్చరించారు. ఇలాంటివి పునరావృతం అయితే సహించే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షునిగా సుదర్శన్, పట్టణ అధ్యక్షులుగా కొంగనపల్లి మధును నియమించినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వీరిద్దరికి ఎమ్మెల్యే సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి టీడీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, తొపెల శ్రీనివాసులు, ఖాజాపీర, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందిగా బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ

విశాలాంధ్ర – శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 16వ తేదీన శ్రీశైలం వస్తున్న సందర్భంగా శ్రీశైలం పరిసర ప్రాంతాలు నల్లమల అడవి ప్రాంతాలలో గ్రేహౌండ్స్ సాయుధ బలగాలు ప్రధాని పర్యటనకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ తెలిపారు. ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్ రోడ్డు మార్గం భ్రమరాంబ గెస్ట్ హౌస్ గుడి పరిసర ప్రదేశాలు సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశ నిర్దేశం చేయటం జరిగిందని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ తెలిపారు.

నాణ్యత, నమ్మకానికి చిరునామా అన్సర్ జ్యువెలర్స్

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నాణ్యత, నమ్మకానికి చిరునామా అన్సర్ జ్యువెలర్స్ అని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కొనియాడారు. నంద్యాల చామకాల్వ సమీపంలోని సౌజన్య ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీస్ మెగా ఎగ్జిబిషన్‌ను ఆదివారం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రాంతంలో ఇంత పెద్ద స్థాయిలో, అత్యాధునిక డిజైన్లతో ఆభరణాల ప్రదర్శన ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అన్సర్ జ్యువెలర్స్ ఎల్లప్పుడూ నాణ్యతతో కూడిన, నమ్మకమైన బంగారాన్ని, డైమండ్స్‌ను వినియోగదారులకు అందిస్తుందని, అతి సరసమైన ధరలకే అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన బంగారు ఆభరణాలను అందించడం అన్సర్ జ్యువెలర్స్ యొక్క ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా వజ్రాభరణాలలో అద్భుతమైన కలెక్షన్స్ ఉన్నాయని, నంద్యాల, చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్సర్ జ్యువెలర్స్ యజమానులు అన్సర్, అమీర్ లు మాట్లాడుతూ 13వ తేదీ సోమవారం వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, ప్రతి లక్ష రూపాయల కొనుగోలుపై ఒక వెండి కాయిన్, ప్రతి రూ.25 వేల కొనుగోలుపై ఒక్క లక్కీ కారు, బైక్ కూపన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

విజయనగర కాలంలో పనిచేసిన యోధులే నేటి మాలలు

విశాలాంధ్ర – నంద్యాల రూరల్: విజయనగరం రాజుల కాలంలో పాలే గార్ల కింద పనిచేసి మల్ల యోధులుగా గుర్తింపు పొందిన వారే నేటి మాలలుగా ఉన్నారని రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వాడల త్యాగరాజు, మాలల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ కార్యదర్శి నీసు దస్తగిరి, నంద్యాల జిల్లా అధ్యక్షులు బండి దేవంత కుడులు అన్నారు. ఆదివారం సీఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు మాలల నంద్యాల జిల్లా నూతన కమిటీ సమావేశం సత్యం అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ్ నగర సామ్రాజ్యంలో పాలె గార్ల కిందయోదులుగా పనిచేసిన వారే నేటి మాలలుగా గుర్తించబడ్డారని తెలియజేశారు. ప్రధానంగా ప్రస్తుతం వృత్తిపరంగా పట్టు నేత కార్మికులుగా ఉంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నారని వారు అన్నారు. గత చరిత్ర తెలుసుకుంటే 12వ శతాబ్దంలో పలనాడు మంత్రి పలనాటి బ్రహ్మానాయుడు కాలంలో పలనాడు యుద్ధంలో మరణించిన కన్నమ్మ దాసు వారసులుగా చరిత్ర తెలుపుతుందన్నారు. మాలలు గ్రామ సైనికులుగా చెన్నకేశవ స్వామి పూజారులుగా, ఆధ్యాత్మికవేత్తలుగా సాధువులుగా గుర్తించబడ్డారని వారు తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్ ఆశయా అడుగుజాడల్లో నడవాలని అలాగే కత్తి పద్మారావు బొజ్జతారకం లాంటి నాయకుల ఆశయాలకు కనుగుణంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వల్ల ఏపీ ప్రభుత్వం మాలలకు తీరని అన్యాయం చేస్తుందని వారన్నారు. గతంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను మాలలకు ఇవ్వాలన్నారు. కాగా మాలలపై జరుగుతున్న దాడులను అరికట్టి వారి అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నంద్యాల జిల్లా నూతన మాల మహానాడు కమిటీ ఏకగ్రీవంగా మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి నీసు దస్తగిరి, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి త్యాగరాజు ఆధ్వర్యంలో పలు నిర్ణయాలను తీర్మానించారు. మాలల హక్కుల సమస్యలపై ఉద్యమించే సమయం ఆసన్నమైం దని మాలలు ఐక్యమత్తంగా ఉండి ఆర్థికంగానూ రాజకీయంగాను అభివృద్ధి చెందాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పోలూరు సర్పంచ్ ప్రతాప్, గోస్పాడు నాయకులు వెంకట్, వెంకటేశ్వర్లు, అవుకు సత్యం, నంద్యాల మండల నాయకులు సురేష్ పాల్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బండి దేవాంతకుడు, జిల్లా కార్యదర్శి సురేష్ పాల్ ఉపాధ్యక్షులు బండి రమణ శివుడు జాన్ సెక్రటరీ ప్రసాద్, వారితోపాటు 15 సభ్యులు ప్రతిజ్ఞ చేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు.

అంజుమన్ సంస్థ సేవలను

సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల పట్టణంలో అంజుమన్ సంస్థ చేస్తున్న సేవలను నిరుపేద ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ అధ్యక్షులు ఎన్ఎండి ఖుదుస్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం అంజుమన్ షాదిఖానాలో ఆదివారం పేద ముస్లిం యువతీ యువకులకు సామూహిక వివాహాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎన్ఎండి ఖుదుస్, ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష పాల్గొని ఏడు మంది నిరుపేద ముస్లిం యువతులకు వివాహం జరిపించి యువతి తల్లిదండ్రులకు రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజుమన్ సంస్థ నిరుపేద ముస్లింలకు అండగా ఉంటుందని, సంస్థ ఆధ్వర్యంలో ఎంత మంది వచ్చినా వారందరికీ వివాహాలు జరిపించి రూ.50వేలు అందించడం జరుగుతుందన్నారు. సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీతో పాటు మసీదులకు రంజాన్ మాసంలో జానిమాసులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంజుమన్ సంస్థ సభ్యులు ఉపాధ్యక్షులు అబ్దుల్ హక్, హిదాయతుల్లా, షేక్ మొహమ్మద్ గౌస్, షేక్ మున్నా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకర సమాజం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, వాటి ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో నంద్యాల టెక్కే మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటు చేసిన కామధేను సిరి సంపద, నవనందుల నంద్యాల చెంత గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల సంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతోనే మన సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని, రసాయన ఎరువులు, పురుగుమందులు లేని ఆహారం మన ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. రైతులు ఈ విధానంలో సాగుచేసి ప్రజలకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించడంలో మార్కెట్ యార్డు పూర్తి సహకారం అందిస్తుందని, ఈ సంత ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు మంచి వేదిక లభించిందన్నారు. ఈ సంతలో వివిధ రకాలైన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, దేశవాళీ వంగడాలు, కాయగూరలు, చిరుధాన్యాలు, ఆయుర్వేద ఉత్పత్తులు ప్రదర్శనకు, అమ్మకానికి ఉంచారు. రైతులు, స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి ఫరూక్ పరిశీలించి రైతులు వినియోగదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.పీకే ప్రచార సాధకులు, ప్రకృతి వ్యవసాయ నిపుణులు విజయరాం,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగప్రసాద్, పబ్బతి వేణు, డిపిఎం ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు యాదవ్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రాష్ట్రంలో పర్యటించే అర్హత మోడీకి లేదు

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా : అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర రాష్ట్రానికి చేసింది ఏమి లేదని కల్లిబోల్లి మాటలు,మట్టి నీరు తప్ప చేసింది ఏమి లేదని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలో వెనకబడిన ప్రాంతాలను ఆదుకోవడంలో బీజేపీ ప్రభుత్వం మాట తప్పిందని రాష్ట్రంలో పర్యటించే అర్హత ప్రధాన మంత్రికి లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ నాయకులు రాజు, సలీంతో కలిసి సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలన కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉందని,రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో ప్రత్యేక హోదా ఇవ్వడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం చెందిందని వారు విమర్శించారు. కూటమిలో భాగస్వామ్యమైన టీడీపీ ప్రభుత్వం గతంలో ప్రశ్నించి ఇప్పుడు నోరు మెదపకుండా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడకుండా మౌనంగా ఉందన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు మోడీ జపం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని మరిచారని వారన్నారు. రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న విశాఖ ఉక్కును ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారన్నారు. నిళ్లు నిధులు నియామకాలు అభివృద్ధి ఏమాత్రం రాష్ట్రానికి ఇవ్వకుండా తప్పుడు వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్రానికి ఏమి సాధించారో ఆంధ్ర ప్రజలకు చెప్పి రాష్ట్రంలో పర్యటించాలని లేనిపక్షంలో కర్నూలుకు విచ్చేస్తున్న మోడీని వామపక్ష పార్టీలుగా అడ్డుకుంటామన్నారు.

నేడు ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

- సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

కల్యాణ మండపం నిర్మాణానికై విరాళం

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ, నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్ తన తల్లి రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థంగా రూ.నాలుగు లక్షలు కల్యాణ మండపం నిర్మాణానికై విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సత్రం కమిటీ సభ్యులకు రూ.4లక్షల చెక్‌ను విరాళంగా అందించి విలేకరుల సమావేశంలో శెట్టి విజయకుమార్ మాట్లాడారు. తన తల్లి రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థంగా ప్రతి ఏటా పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. సత్రం అభివృద్ధికి ముస్ముందు కూడా తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఇటీవల అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చరిత్రపై ఓ చిత్రాన్ని తాను స్వయంగా నిర్మించినట్లు అన్నారు. త్వరలోనే ఆ చిత్రం విడుదల ఉంటుందన్నారు. స్వామి వారి మహిమలు జీవిత చరిత్ర సనాతన ధర్మం సాంప్రదాయాలను ఈ చిత్రంలో చిత్రీకరించినట్లు తెలిపారు.

పెండేకంటి వెంకటసుబ్బయ్య సేవలు అమోఘం

విశాలాంధ్ర – బనగానపల్లె: కీ.శే.పెండే కంటి వెంకట సుబ్బయ్య 33వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని పెండేకంటి వెంకట సుబ్బయ్య స్థాపించి నటువంటి వాసవి పాలిటెక్నిక్ కళాశాలలోని పెండేకంటి వెంకట సుబ్బయ్య విగ్రహానికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య వారి బృందం కలిసి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ పెండకంటి వెంకటసుబ్బయ్య గ్రామస్థాయి నుండి ఆరుసార్లు ఎంపీగా కేంద్ర సహాయ మంత్రిగా కర్ణాటక బీహార్ రాష్ట్రాల గవర్నర్గా దేశానికి సేవలు అందించారన్నారు. నియోజకవర్గంలోని విద్యాసంస్థలు, రైల్వేతో పాటు ఆర్టీసీ బస్టాండు, కృషిజ్ఞాన కేంద్రం కొరకు స్థలం తదితర ప్రజలకు అవసరమైనటువంటి సౌకర్యాలను గుర్తించి పెండేకంటి వెంకటసుబ్బయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెరువు పల్లె శరత్ బాబు,సాయిరాం, సురేష్, కాసు జంగం శెట్టి ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా..

విశాలాంధ్ర-అవుకు : అవుకు పట్టణంలోని కొత్త కాల్వ వద్ద లారీ కంటైనర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు విజయవాడ నుండి హిందూపురంకు వెళ్తున్న లారీ కంటైనర్ అవుకు పట్టణంలోని కొత్త కాల్వ సమీపముకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించిపోయి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.

విద్యా ఉపాధి కల్పన కోసం పోరాడుదాం

విశాలాంధ్ర – నందికొట్కూరు : విద్య ఉపాధి కోసం ప్రతి ఒక్కరం కలిసి పోరాడుదాం అని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మద్రిస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహమును సందర్శించారు. ఈ సందర్భంగా పి.మద్రిస్వామి మాట్లాడుతూ విద్యా-ఉపాధి కల్పన కోసం పోరాటాలను ఉధృతం చేద్దామని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలని విద్యార్థులతో సమావేశమై ప్రభుత్వానికి సూచించారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్‌కు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్కు, కమాటి పోస్టులను భర్తీ చేయాలని కోరారు.పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ సహాయ కార్యదర్శులు శివతేజ,ఖలీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర – బనగానపల్లె : ఈనెల 16వ తేదీన ఉమ్మడి కర్నూల్ జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద జరుగుతున్న ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పార్టీ పరిశీలకులు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, నటెష్ చౌదరి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ జనసేన, బీజేపీ కార్యకర్తలతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని సభను ఉమ్మడి జిల్లాలో ఎంపిక చేశారన్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టి 2.0 సంస్కరణల అమలు తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో బహిరంగ సభను నిర్వహించి జీఎస్టీ 2.0 ప్రతి ఫలాలు ప్రజలుకు వివరిస్తారన్నారు. ప్రజలను అడిగి తెలుసుకుంటారన్నారు. జీఎస్టీ సంస్కరణలను దేశంలో మొదటగా సమర్థించిన నాయకుడు విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అదేవిధంగా కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. దీంతో వ్యాపారస్తులకు ప్రయోజనం కలిగిందన్నారు. ఓర్వకల్లులో రూ.లక్ష కోట్లతో పెట్టుబడులు వచ్చి పారిశ్రామిక హబ్బుగా అభివృద్ధి చెందుతుందని ఈ సమయంలో ప్రధాని పర్యటనతో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని మోడీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. దీంతో శ్రీశైలం ఆలయానికి నిధులు వచ్చి ఆలయం ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. మూడు లక్షల మందితో నిర్వహించే బహిరంగసభను టీడీపీ, బీజేపీ, జనసేన, నాయకులు కార్యకర్తలు టీడీపీ బూత్, క్లస్టర్ ఇంచార్జిలు ప్రత్యేక చొరవ తీసుకొని నియోజవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, వైస్ చైర్మన్ భూషణ, వాణిజ్య విబాగా ఛైర్మెన్ టంగుటూరి సీనయ్య, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బురానుద్దీన్, ఖాసింబాబు, సర్పంచులు తులసి రెడ్డి, బేడుదల మహేశ్వర్ రెడ్డి, బండి మోలేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,శంకేశ్వర్ రెడ్డి, కొడుదల పుల్లారెడ్డి,శరత్ బాబు, నారాయణరెడ్డి, బీసీ మదన్ భూపాల్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రాయలసీమ సలాం, అత్తర్ కలాం, రాజశేఖర్, కృష్ణ నాయక్, గడ్డం నాగేశ్వర్ రెడ్డి,బాలరాజు, రామ్ శేఖర్ ,జనసేన నాయకులు భాస్కర్, బిజెపి నాయకులు బచ్చు శరత్, మంచాల మద్దిలేటి రెడ్డి, అరుణ్ నాయక్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టనున్న నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-అవుకు: నూతన డీఎస్సీ ద్వారా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారని మండల విద్యాధికారి శ్రీధర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ 2025 ద్వారా ఎంపిక కాబడిన నూతన ఉపాధ్యాయులు శిక్షణ అనంతరం బాధ్యతలు చేపట్టనున్నారని అన్నారు. మండలానికి 33 మంది ఎస్జీటీలు, 20 మంది స్కూల్ అసిస్టెంట్లు మొత్తం 53 మంది ఉపాధ్యాయులు రానున్నట్లు తెలిపారు.

శెట్టివీడులో వీధి దీపాల ఏర్పాటు

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామంలో ఆదివారం వీధిదీపాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.34 వేలతో గ్రామంలోని పలు కాలనీలలో 28 ఎల్ఈడీ వీధి దీపాలు అమర్చినట్లు ఆయన తెలిపారు. వీధి దీపాల ఏర్పాటును స్థానిక టిడిపి నాయకులు నరసింహారెడ్డి పర్యవేక్షించారు. వీధిదీపాల ఏర్పాటుతో రాత్రి వేళ్ళలో ఇబ్బందులు తొలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జేఎల్ఎం వెంకటేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సొంత నిధులతో పింఛన్

విశాలాంధ్ర – బనగానపల్లె : బీసీ ఇందిరారెడ్డి క్రైప గ్రామానికి చెందిన 6గురు క్యాన్సర్ బాధితులకు సొంత నిధులతో పింఛన్ ప్రతినెల అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఆదివారం నాడు బీసీ ఇందిరా రెడ్డి క్రైప గ్రామానికి వెళ్లి ఆరుగురు క్యాన్సర్ బాధితులకు ఒక్కొక్కరికి రూ.మూడు వేలు పింఛన్ ప్రారంభించారు. ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌కు అదనంగా ఒక్కొక్కరికి మూడు వేలు పింఛను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్యాన్సర్ బాధితులు బీసీ ఇందిరా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : కడప జిల్లాలోని వేంపల్లె ఉర్దూ కళాశాల అభివృద్ధి, మర్కస్ మసీద్ రక్షణ కొరకు మంత్రి ఫరూక్‌కు మసీద్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మసీద్ కమిటీ సభ్యులు షేక్ ఇబ్రహీం, ఇతర ప్రతినిధులు నంద్యాలలోని టీడీపీ కార్యాలయం నందు కలిసి వేంపల్లె ఉర్దూ కళాశాల అభివృద్ధి ఆవశ్యకతను, మర్కస్ మసీద్‌కు రక్షణ కల్పించి, దాని అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 13, అక్టోబరు 2025

పెండింగ్‌లో ఉన్న ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో ఈ నెల 16న ప్రధాన మంత్రి పర్యటించనున్న సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ఏర్పాట్లను ఆదివారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. కలెక్టర్ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పీఎం వచ్చే దారిలో బ్యారికెడింగ్ పనులను ఈరోజు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశంలో పెండింగ్‌లో ఉన్న పనులను, ఇతర రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి భరత్ గుప్తా, శౌర్యమాన్ పటేల్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని మోడీ.. గో బ్యాక్

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని మోడీ గో బ్యాక్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్‌లు అన్నారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో మోడీ గోబ్యాక్ అంటూ వామపక్ష నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ జీఎస్టీ సుంకాల తగ్గింపు ఘనకార్యం గురించి మాట్లాడేందుకు ఈ నెల 16న కర్నూలుకి వస్తున్నారని, దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ 16 నెలల కాలంలో నాలుగుసార్లు రాష్ట్ర పర్యటనకు వచ్చారని, మోడీ పర్యటనలతో రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడ్డ ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు అమలు చేయని మోడీకి రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని మోడీ గో బ్యాక్ అన్నారు. 2017లో మోడీ 28శాతం వరకు జీఎస్టీ విధించినప్పుడే వామపక్ష పార్టీలు వ్యతిరేకించాయని, జీఎస్టీ విధించిన దేశాలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించే సుంకాలపై, హెచ్‌వన్‌బీ వీసా ఫీజులు ప్రకటించినప్పుడు మోడీ ట్రంప్‌కు వ్యతిరేకంగా ఒక్క మాటైనా మాట్లాడలేకపోయారని విమర్శించారు. ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం శత విధాల ప్రయత్నం చేస్తుందని, విశాఖ ఉక్కును ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మోడీకి వత్తాసు పలకడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మోడీ పర్యటనను వామపక్ష పార్టీలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పాలకుల వైఫల్యాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు.కారుమంచి, సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఆస్పరి మండల కార్యదర్శి విరుపాక్షి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, కారన్న, పెద్ద ఈరన్న, జోహారాపురం కాశీ, సీపీఎం నాయకులు రవిచంద్ర పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : ఈ నెల 13న సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమైనందున కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దయిందని, ప్రజలు ఈ విషయం గమనించగలరని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పత్తికొండ: సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.30.30 లక్షల చెక్కులను ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో 42 మంది బాధితులకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, ఎంపీ బస్తిపాటి నాగరాజు పంపిణీ చేశారు. వారు మాట్లా డుతూ వివిధ రకాల అనారోగ్యాలకు గురై వైద్య ఖర్చులకోసం ఇబ్బం దులు పడుతున్న వారికి సీఎం సహాయ నిధి వరం లాంటిదన్నారు.

లైంగిక దాడికి పాల్పడ్డ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

విశాలాంధ్ర-ఆలూరు: నియోజకవర్గంలోని హొళగుంద మండలంలో ఓ గ్రామానికి చెందిన విద్యార్థిపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పలువురు తెలిపిన వివరాల మేరకు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హొళగుందలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ చదువుకుంటున్నట్లు సమాచారం. తన బంధువు హొళగుంద మండల ప్రభుత్వ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఆయన, తన భార్య ఇంట్లో లేని సమయంలో సదరు విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఆయన భార్య మనస్తాపానికి గురై, పురుగులమందు సేవించి, ఆత్మహత్యాయత్నం చేసింది. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఆమెను బళ్లారికి తరలించగా, చికిత్స పొందుతున్నారు. బాధిత విద్యార్థిని సైతం మనస్తాపానికి గురై తాను సైతం పురుగు మందు సేవించింది. గమనించిన బంధువులు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై స్థానిక ఎస్సైను వివరణ కోరగా, తమ దృష్టికి రాలేదని, తమకు ఎవ్వరూ పిర్యాదు చేయలేదని వెల్లడించారు.

సమర్థవంతంగా పని చేయండి : కమిషనర్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఈ నెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నగరపాలక అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో మున్సి పల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా రహదారుల మరమ్మత్తు పనులు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, సైన్ బోర్డులు, దీపాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య చర్యలు, మొబైల్ టాయిలెట్లు, స్నాక్స్, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. నగరంలో సుందరీకరణ, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి విభాగం అధికారులు తమ పనులు సమ యపాలనతో పూర్తి చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్య వేక్షక అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై దాడి అమానుషం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్న లక్ష్యంతో విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపై దాడి చేయడం అమానుషమని ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసీ సుంకన్న అన్నారు. ఆదివారం ఎస్టీయూ ఆదోని, కౌతాళం మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఆదోనిలోని ఎస్టీయూ భవన్ నందు కౌతాళం మండల ఉపాధ్యక్షుడు అంజనయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంసీ సుంకన్న హాజరై మాట్లాడుతూ ఇటీవల గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామం నందు బసవరాజు అనే ఉపాధ్యాయుడిపై విద్యార్థి తండ్రి రంగస్వామి దాడి చేయడం చాలా హేయమైన చర్య అని, ఇలాంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీయూ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. సమావేశంలో ఆదోని మండలం ఆర్థిక కార్యదర్శి షేక్షావలి, సీనియర్ నాయకులు సుధాకర్, వేణుగోపాల్, లక్ష్మన్న, రాజానాయక్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలకు కాంపౌండ్ నిర్మించాలి

విశాలాంధ్ర - హొళగుంద: గ్రామ సచివాలయాలకు కాంపౌండ్ గోడ లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సచివాలయాలకు కాంపౌండ్ గోడ లేకపోవడంతో ఆవారా పశువులు, గొర్రెలు, పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. సచివాలయానికి వచ్చేవారు సచివాలయం మెట్లు, ముఖ ద్వారం వద్ద వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల దాటుకుని వెళుతున్నామని ప్రజలు ఆదివారం తెలిపారు. కాంపౌండ్ గోడ లేక పిచ్చి మొక్కలు, కంప చెట్లు విపరీతంగా పెరగడంతో కొందరు మలమూత్ర విసర్జన చేస్తున్నారని, దీంతో సచివాలయాలు కంపు కొడుతున్నాయని, కంపు వాసనాన్ని భరించలేకపోతున్నామని సచివాలయం సిబ్బంది వాపోతున్నారు. రూ.45 లక్షలతో అధికారులు గ్రామ సచివాలయం పక్కా భవనం నిర్మించి, కాంపౌండ్ గోడ నిర్మించకుండ వదిలివేశారంటున్నారు. గ్రామ సచివాలయాలతో పాటు రైతు సేవ కేంద్రాలకు కాంపౌండ్ గోడ లేక పోవడంతో విషపురుగులు పట్ట పగలే తిరుగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రాలకు కాంపౌండ్ గోడ నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అభివృద్ధికి నోచుకోని నగర పంచాయితీ

విశాలాంధ్ర - గూడూరు : నాడు మేజర్ పంచాయతీ నేడు నగర పంచాయతీ. పేరు మారిందే తప్ప, గ్రామం గ్రామంగానే ఉండిపోయి, నగరానికి నోచుకోలేని దుస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. మేజర్ పంచాయతీని నగర పంచాయతీగా మార్పు చేసిన ఘనత తమదేనంటూ గొప్పలు చెప్పన్న నాయకులు కొందరు ప్రస్తుతం లేకపోవచ్చు. కానీ వారిని పైకి ఎత్తి తమ నాయకుని గొప్పతనం ఊరూరా ప్రచారం చేసి, విస్తృత ఆర్భాటాలకు వెళ్లారు. ఆర్భాటాలకు వెళ్లిన నేతలు కొందరు ప్రజాప్రతితులుగా చెలామణి అవుతున్నారు. మరికొంద రైతే కీలక రాజకీయాలు చేస్తున్నారు. 2011న గూడూరు నగర పంచాయతీగా మార్పు చెందింది. 2014 మార్చి నెలలో జరిగిన మొదటి నగర పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ విజయకేతనం ఎగిరేసి, నగర పీఠాన్ని దక్కించుకుంది. 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో కూడా రెండోసారి వైసీపీ పాలకవర్గమే ఏర్పడింది. అప్పటి నుండి నేటి వరకు గూడూరులో ప్రత్యేక వసతులు, కొత్త భవనాలు, శిథిలావస్థకు చేరిన పురాతన భవనాలకు మరమ్మత్తులు చేయక పోవడంతో అసౌకర్యాల నడుమ నగర పంచాయతీ ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఒకపక్క పన్నుల భారం మరోపక్క అధిక స్థల రిజిస్ట్రేషన్ చలానాలతో ఆర్థికంగా ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు.

ఉపాధి పనులను కోల్పోయిన సామాన్య ప్రజలు : గూడూరు నగర పంచాయతీగా ఏర్పడ్డాక ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పట్టణ ప్రజలకు దూరం చేసింది. దీంతో సమాన్య ప్రజలంతా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడంతో చిన్నారులు చదువులకు దూరం అవుతున్నారు.

పాలకులకు పట్టదు, నేతలకు నచ్చదు: నగర పంచాయతీని వైసీపీ పాలకవర్గం పాలిస్తుంది. రాష్ట్రంలో మాత్రం అధికారం టీడీపీది. ప్రస్తుతం అభివృద్ధి చేస్తే పాలకవర్గానికి మంచి పేరు వస్తుందనే ఆలోచనతో టీడీపీ నేతలకు నచ్చడం లేదని కొందరు చెప్పుకొస్తున్నారు. అధికారంలో తాము లేమని, తమకేమి పట్టనట్లు వైసీపీ పాలకవర్గం మౌనంగా ఉన్నట్లు మరికొందరు చెప్పుకొస్తున్నారు.

నిధులున్నా.. అభివృద్ధి సున్నా: నగర పంచాయతీలో సాధారణ నిధులు పక్కనపెడితే 15 ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ.8 కోట్ల దాకా ఉన్నట్లు అధికారులు, కౌన్సిల్ సభ్యులు తెలుపుతున్నారు. ప్రణాళిక లోపంతో నిధులను సద్వినియోగం చేసుకోవడం లేదని, ప్రతి కౌన్సిల్ సాధారణ సమావేశంలో పార్టీలకు అతీతంగా ప్రస్తావించినప్పటికీ అధికారులు మాత్రం తేలికగా తీసుకొని, గాడిన పెట్టలేకపోతోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అసంపూర్తి భవనాలు, అసౌకర్యంగా సేవలు: నగర పంచాయతీ ఏర్పడ్డాక ఎక్కడ కూడా నూతన భవనాలను ప్రారంభించ లేదు. నగర పంచాయతీ భవనానికి దాతలు ముందుకొచ్చి 20 సెంట్లు స్థలం ఇచ్చారు. అందులో కొద్దిపాటి నిర్మాణాలు చేపట్టి, మధ్యలోనే నిలిపివేశారు. రోడ్ల విస్తరణ లేక నిత్యం ట్రాఫిక్ అంతరాయంతో ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా గూడూరు మండలానికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయం కూడా లేకపోవడం ఒకింత ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. అమృత పథకంలో భాగంగా అరకొరగా ట్యాంకులు, పైపులైన్ పనులు చేపట్టి మధ్యనే వదిలేశారు. గూడూరును అభివృద్ధి చేసి పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు, కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేస్తున్నప్పటికీ అటు పాలకవర్గం, అధికార యంత్రాంగంలో చలనం లేదు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు కల్పించుకొని గూడూరును అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పలువురు కోరుతున్నారు.

సీటు సాధించిన క్రాంతిని సన్మానించిన నేతలు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ నందు నివాసం ఉండుచున్న ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్ ఎస్.రాజేష్ బాబు కూతురు ఎస్.క్రాంతి, 2025 నీట్ ఫలితాల్లో నెల్లూరు నగరంలో నారాయణ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవ సహాయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, ఉపాధ్యాయులు బి.జ్ఞాన ప్రకాష్‌లు ఆదివారం వారి గృహానికి వెళ్లి క్రాంతికి అభినందనలు తెలిపారు. ముందుగా శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ చిత్రపటంను అందజేశారు.

పీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 16న ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద సభ ప్రాంగణం ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభకు రానున్నారన్నారు. సభకు హాజరవడంతో పాటు వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్ట్‌ల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు అని కూడా దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు. ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతంగా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- చిప్పగిరి: రోడ్డు ప్రమాదంలో కుమార్ స్వామి(35) అనే వ్యక్తి ఆదివారం మృతి చెందారు. బంధువులు మిత్రులు వివరాలు మేరకు చిప్పగిరి మండలం నంచర్ల గ్రామానికి చెందిన తంబల పార్వతమ్మ కుమారుడు కుమార్ స్వామి ప్రతిరోజు గ్రామము నుండి అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో ఉల్లిగడ్డలు వ్యాపారం చేసేవాడని శనివారము గుంతకల్లుకు వెళ్లిన కుమారస్వామి కసాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నమ్మ తోట సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని రోదించారు. కసాపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కొరకు గుంటకల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: సుంకులమ్మ పుణప్రతిష్ట నిర్మాణానికి దాతలు సహకరించాలని బోయ బొంతిరాళ్ల సర్పంచ్, న్యాయవాది జె.రవిమోహన్ అన్నారు. ఆదివారం బోయబొంతి రాళ్ల గ్రామంలో నిర్మిస్తున్న సుంకులమ్మ గుడి నిర్మాణానికి కీర్తి శేషులు జె.కృష్ణమూర్తి కుమారులు జె.రాజ శేఖర్, జె.రవి మోహన్, జె.మల్లికార్జునలు రూ.50 వేల నగదును కమిటీ సభ్యులు రామాంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమవంతు సహాయం అందిస్తే నిర్మాణం పూర్తయితుందన్నారు. గ్రామంలో అందరూ కలిసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కోవాలన్నారు. గ్రామభివృద్ధికి కుల, మతా భేదం లేకుండా కలిసికట్టుగా ముందుకొచ్చి అందరూ సహకరించాలన్నారు. సుంకులమ్మ ప్రాణ ప్రతిష్టకు దాతల సహకారంతో గుడి అభివృద్ధి నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కలిసికట్టుగా ఉంటే కలదు సుఖం అన్నట్లుగా అందరి సహకారంతోనే ఏ పనైనా సాధ్యమైతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరి బాలరాముడు, నాగరాజు, భవదిత్య, గ్రామస్థులు కృష్ణమూర్తి, రాంబాబు, రాజు, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

మారని ఎస్ఎంసీ కమిటీ సభ్యుల పేర్లు



విశాలాంధ్ర- హొళగుంద: మండల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో గతేడాదిలో కొత్తగా ఏర్పడిన ఎస్ఎంసి కమిటీ సభ్యుల పేర్లను స్పెషల్ ఆఫీసర్ నిర్లక్ష్యంగా బోర్డ్ మీద వదిలివేశారు. ఇప్పటికీ పాత ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, చైర్మన్, ఉప చైర్మన్ అన్న పేర్లతో పాటు బదిలీపై వెళ్లిన ఎంఈఓ, మండల ఏఈ, స్పెషల్ ఆఫీసర్ పేర్లు బోర్డు మీద అలాగే దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న కొత్తఎస్ఎంసి కమిటీ పేర్లు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ, స్పెషల్ ఆఫీసర్, మండల ఏఈ పేర్లు రాయకపోవడం పట్ల ప్రజలు స్పెషల్ ఆఫీసర్ పని తీరును తప్పు పట్టారు. కనీసం తన పేరును రాయకపోవడం పట్ల నిర్లక్ష్యం వైఖరికి నిదర్శనంగా మారిందని ప్రజలు వాపోయారు. సంబంధిత జిల్లా ఉన్నతఅధికారులు ప్రస్తుతం ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ చైర్మన్, ఉప చైర్మన్‌తో పాటు అధికారుల పేర్లను బోర్డుపై ఏర్పాటు చేస్తే సులభంగా గుర్తించవచ్చని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - వెల్దుర్తి: మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో ఈ నెల 5న ఆది వారం అర్ధరాత్రి గ్యాస్ లీకైన అగ్ని ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు కాలిన గాయాలపాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురితో పాటు గర్భస్థ శిశువు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, వడ్డెర సంఘం రాష్ట్ర అధక్షులు జె.తిరుపాల్బాబు, మండలం వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె మహేష్ బాబు, నాయకులతో కలిసి ఆదివారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండ అనిల్ వద్దకు వెళ్లిన ఆయన వైద్యసేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తిరుపాల్ బ్బాబు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఒకరి తర్వాత ఒకరు వారం వ్యవధిలోనే మృతి చెందడం కలచి వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి హైదరాబాద్‌లోని నిమ్స్ వైద్యశాలకు తరలించి, ఆ బాలునికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై గ్యాస్ ఏజెన్సీ వారు బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించ లేదన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరగపోతే వడ్డెరసంఘం తరపున పోరాటం తప్పదన్నారు. ఇప్పటికే ఆ కుటుంబ పెద్ద బండ నాగరాజు (40), చిన్నకుమారుడు చరణ్ (3), ఆరు నెలల గర్భిణీగా ఉన్న అతని భార్య బండ సువర్ణకు అబార్షన్ అయి కడుపులో ఉన్న ఆడ శిశువు గర్భంలోనే కన్నుమూసిందని, ఆ తర్వాత బండ సువర్ణ (32) సైతం చనిపోయిందన్నారు. మండల వడ్డెర సంఘం అధ్యర్థులు వడ్డె మహేష్, నాయకులు వడ్డె అశోక్ కుమార్, డోన్ అంజి, వెంకటేష్, శ్రీను, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రకోట పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - నందవరం: వైసీపీ ఎమ్మిగనూరు తాలూకా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డికి నందవరం మండలం నుండి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. హాళహర్వి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, నందవరం గ్రామానికి చెందిన చుక్క మల్లేష్, లింగమూర్తి, ఓ.లక్ష్మన్న, బసవరాజు గౌడ్, నరసింహులు, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, నాగలదిన్నె గ్రామానికి చెందిన రాజేష్ శెట్టి, ఈరన్న శెట్టి, నడిపి రాముడు, రామాంజినేయులు, రుద్రయ్య, కోటేకల్ చాంద్, ఉసెని గౌడ్, తదితరులు కలిసి భారీ ఎత్తున శాలువా, పూలమాల, బొకేలతో వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధాని పర్యటనకు 7300 మంది పోలీసులతో పకడ్బందీ భద్రత

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఈ నెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం వచ్చిన సెక్టార్, లైజనింగ్ పోలీసు అధికారులతో మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా ఆదివారం ఓర్వకల్లు మండలం, నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్ హిల్స్ లో బహిరంగ సభ ప్రాంతం దగ్గర ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్ గురించి, జియో గ్రాఫికల్ మ్యాప్‌ను చూపిస్తూ మాట్లాడారు. ప్రధాని పర్యటన నిమిత్తం 7,300 పోలీసు బలగాలను బందోబస్తుకు వినియోగిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం ఏరియాల నుండి వచ్చే వాహనాలను నాగాలాపురం దగ్గర ట్రాఫిక్ మళ్ళింపు చేయాలన్నారు. ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి, వీఐపీ కాన్వాయ్ రూట్, ఏయే నియోజక వర్గాల నుండి ఎంత మంది ప్రజలు వస్తున్నారని, క్రౌడ్ కంట్రోల్ ఏవిధంగా చేయాలనే విషయాల గురించి బందోబస్తు వివరాల గురించి, జియో గ్రాఫికల్ మ్యాప్ ను చూపిస్తూ వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. ప్రతి సెక్టార్ ఇంచార్జ్ పోలీసు ఉన్నతాధికారులకు, లైజనింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. వీవీఐపీల పార్కింగ్, వీవీఐపీల గ్యాలరీల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్ రెడ్డి, దేవరాజ్, మాధవ్ రెడ్డి, దీపికా పాటిల్, జి.కృష్ణకాంత్, కృష్ణకాంత్ పటేల్, శ్రీనివాసరావు, మణికంఠ చందవోలు, దీరజ్ కునుబిల్లి, షెల్కే నచికేత్ విశ్వనాథ్, చక్రవర్తి, లక్ష్మీనారాయణ, ట్రైనీ ఐపీఎస్‌లు, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 13, అక్టోబరు 2025

కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర – జూపాడుబంగ్లా: రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును రద్దు చేయడం వల్ల వేలాది మంది కార్మికులు తమకు రావలసిన సంక్షేమ ప్రయోజనాల నుండి దూరమయ్యారని, బోర్డు పునరుద్ధరణ భవన నిర్మాణ కార్మికులకు చాల అవసరమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి కోరారు. ఆదివారం మండలంలోని తర్తూరు గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం.రఘురామమూర్తి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు శ్రమించి, కుటుంబాలను పోషిస్తున్నారని ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా గతంలో కార్మికులకు పలు సంక్షేమ పథకాలు అందించేవని ఆయన తెలిపారు. ఏఐటిసి కార్మిక సంఘాలు పోరాటాల వలన నిర్మాణ కార్మికుల సంక్షేమ కోసం బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాల్లో గాయపడి మృతి చెందిన వారికి నష్టపరిహారాలు చెల్లించాలని వారు అన్నారు. కార్మికుల పిల్లలకు స్కాలర్ సీపులు, మహిళలకు ప్రసూతి సహాయాలు ప్రయోజనాలు అందేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. దీనివలన 50 వేలకు పైగా భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన పెండింగ్ క్లైములను తీరిగి రాకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత

ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం పెద్దల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డును యధావిధిగా పునరుద్ధరణ చేసి మరిన్ని అదనపు సౌకర్యాలు కల్పిస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిందని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న 50 వేల క్లైములను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు లాలు బాష, బాబు, మౌలాలి, వాహబ్, అన్వర్ బాష, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన శ్రీశైల దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ లను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు జిల్లెల్ల శ్రీదేవి, మేడ మురళీధర్‌లు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను కలిసిన సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యులు జిల్లెల్ల శ్రీదేవి, మేడ మురళీధర్‌లు, శ్రీశైలం దేవస్థానం, భక్తుల సౌకర్యాలకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీశైలం అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి మంత్రి ఫరూక్ తో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ట్రస్ట్ బోర్డు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శ్రీరాములు, పారిశ్రామికవేత పబ్బతి వేణు తదితరులు పాల్గొన్నారు.

కనకదాసుడి ఆలయం పరిశీలించిన చైర్మన్

విశాలాంధ్ర – హొళగుంద: మండల కేంద్రంలో కురువ కులానికి సంబంధించిన స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలాన్ని రాష్ట్ర కురువ సంక్షేమ ఫెడరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆదివారం పరిశీలించారు. ఆదోని రోడ్‌లో కనకదాస్ సర్కిల్ విగ్రహ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ హొళగుందా మండల కేంద్రం నందు కురువల ఆరాధ్య దైవమని, కనకదాసు విగ్రహం ప్రధాన కూడలి నందు ఆవిష్కరణ, కురువలకు కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు మంజూరు చెయిస్తాయన్నారు. చైర్మన్‌కు పూర్వ సంఘం నాయకులు పూల హారాలు చేసి శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. కె.ఆంజనేయ, దర్గన్న, శేసన్న, బొజ్జన్న, వెంకోబ, గర్జప్ప, చాగప్ప తదితరులు పాల్గొన్నారు.

చైనా బాణా సంచాను విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర – గూడూరు: చైనా దేశంలో ఉత్పత్తైయిన బాణాసంచాను విక్రయిస్తే చర్యలు తప్పవని బాణసంచా విక్రయిదారులను బీజేపీ నేతలు హెచ్చరించారు. చైనాకు చెందిన బాణాసంచాకు వ్యతిరేకంగా ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్లో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు, బజరంగ్దళ్ రాష్ట్ర గోరక్ష ప్రముఖ రాజేష్ ఆధ్వర్యంలో నేతలు ఫ్లకార్డులతో మూకీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మల్లేష్ నాయుడు మాట్లాడుతూ చైనా దేశానికి చెందిన విషపూరిత బాణా సంచాను భారత ప్రభుత్వం నిషేధించిందన్నారు. హిందువుల మనో భావాలు, హిందూ దేవతలు అవమానించే బాణాసంచాను విక్రయిస్తే చట్టపకారం పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు శివ రాముడు, పొన్నకల్ వెంకటేష్, నవీన్, సొత్తుతే వీరన్న, ఆనందు తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర – బనగానపల్లె: పట్టణంలో జీఎం టాకీస్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుతున్న అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలతొ గుత్తేదారు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, మంత్రి పిఏ మురళీమోహన్ రెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, రామలింగారెడ్డి, కళ్యాణి, సీఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల ట్యాంక్‌ను ఏర్పాటు అందజేసిన నాయకులు

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : మహానంది మండలం చెంచుగూడెం ప్రజలకు మహానంది మండల జనసేన నాయకుల మురళి, చందు ఆధ్వర్యంలో చెంచులక్ష్మి గూడెం ప్రజలకు 3 వేల లీటర్ల నీళ్ల ట్యాంక్‌ను అందజేశారు. ముఖ్య అతిథులుగా నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, జనసేన నాయకులు భవనాసి వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ అంటే అందరికీ గుర్తొచ్చే పదం మెగాస్టార్ కుటుంబమేనని, వారి నుంచే జన సైనికులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తుంటారని, చెంచులక్ష్మి గూడెం ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనసేన నాయకులు నీళ్ల ట్యాంక్ ని అందించడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటల నాయకుడు కాదని, చేతల నాయకుడని, ఆయన ప్రజలకు మాటిచ్చారంటే కచ్చితంగా చేస్తానంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా ఒకే తాటిపై నడిపిస్తున్నారన్నారు. గూడెం ప్రజలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్కేటింగ్‌లో మేటిగా నిలిచిన క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర – కర్నూలు : స్థానిక బి.క్యాంపులోని ఖానా ఖజానా రోడ్డులో రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయిలో స్కేటింగ్ పోటీల్లో పలువురు క్రీడాకారులు చక్కటి ప్రతిభ కనబరిచి మెడల్ సాధించారు. ఆదివారం పోటీలు అనంతరం వీరికి మెడల్స్ వేసి అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మునిసిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్న రాముడు, మాజీ కార్పొరేటర్ గూడిపల్లి సురేంద్ర, ఇండస్ పాఠశాల సీఈఓ విల్సన్ అగస్టిన్, రోడ్ రేస్‌లో పతకాలు సాధించిన వారికి మెడల్‌తో సత్కరించారు. రింక్ రసులు మంటే ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగాయి. రింక్ రేస్‌లో గెలుపొందిన వారికి కల్లా రోలర్ స్కేటింగ్ జిల్లా సంఘం సహాయక కార్యదర్శులు ఎ.పునీత చౌదరి, అనూష, సభ్యులు ప్రవంతి రోలర్ స్కేటింగ్ సంఘం సీఈవో పి.సునీల్ కుమార్, కలసి గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ బహూకరించారు. అనంతరం రింక్ రేసులను ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించారు. పోటీలు

ముగిసిన వెంటనే క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్కేటింగ్ జిల్లా సంఘం కార్యదర్శి అబూ బకార్, కోచ్ రెఫ్రీలుగా యశ్వంత్ రెడ్డి, శామ్యూల్ రెనాల్డ్, ఇండస్ పీఈటీ సురేష్ పాల్గొన్నారు. ఈ పోటీలకు రాష్ట్ర రోలర్ స్కేటింగ్ సంఘం నియమించిన పవన్ కళ్యాణ్ పర్యవేక్షకునిగా వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శిదిలావస్థలో జిల్లా కలెక్టర్ కార్యాలయం

విశాలాంధ్ర – కర్నూలు : జిల్లా కలెక్టర్ ఓవైపు నివాసం, మరోవైపు కార్యాలయం, జిల్లా అధికారులు ఉంటున్న కలెక్టర్ కార్యాలయంలో భవనాలు, నీళ్ల ట్యాంకు కూలి పోయే ప్రమాదంలో ఉన్నాయని నగర 48వ వార్డు మహిళా నాయకురాలు మీసాల సుమలత అన్నారు. ఆదివారం నగరంలోని 48వ వార్డు రోజా వీధిలో కలెక్టర్ కార్యాలయంలోని భవనాలు నీళ్ల ట్యాంకు కూలిపోయే ఫ్లా కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగామీసాల సుమలత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రూ.8 కోట్లతో ఆధునీకరణ పనులను ప్రారంభించి, కొన్ని భవనాలకు మరమ్మతులు చేపట్టారన్నారు. మరికొన్ని భవనాలు ప్రమాదకరంగా ఉన్నాయని, ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్రెమ్మ, బీసమ్మ, తహరాబీ, ఆయూష, ముంతాజ్ మాలిక్, నాగప్ప, జాకీర్, నాగప్ప పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలి

విశాలాంధ్ర – క్రిష్ణగిరి: సుంకులమ్మ పుణప్రతిష్ఠ నిర్మాణానికి దాతలు సహకరించాలని బోయ బొంతిరాళ్ల సర్పంచ్, న్యాయవాది జె.రవిమోహన్ అన్నారు. ఆదివారం బోయబొంతి రాళ్ల గ్రామంలో నిర్మిస్తున్న సుంకు లమ్మ గుడి నిర్మాణానికి కీర్తి శేషులు జె.కృష్ణమూర్తి కుమారులు జె.రాజ శేఖర్, జె.రవి మోహన్, జె.మల్లికార్జునలు రూ.50 వేల నగదును కమిటీ సభ్యులు రామాంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమవంతు సహాయం అందిస్తే నిర్మాణం పూర్తయితుందన్నారు. గ్రామంలో అందరూ కలిసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కోవాల న్నారు. గ్రామభివృద్ధికి కుల, మతా భేదం లేకుండా కలిసికట్టుగా ముందుకొచ్చి అందరూ సహకరించాలన్నారు. సుంకులమ్మ ప్రాణ ప్రతిష్టకు దాతల సహకారంతో గుడి అభివృద్ధి నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కలిసికట్టుగా ఉంటే కలదు సుఖం అన్నట్లుగా అందరి సహకారంతోనే ఏ పనైనా సాధ్యమైతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరి బాలరాముడు, నాగరాజు, భవదిత్య, గ్రామస్థులు కృష్ణమూర్తి, రాంబాబు, రాజు, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

మారని ఎస్ఎంసీ కమిటీ సభ్యుల పేర్లు



విశాలాంధ్ర– హొళగుంద: మండల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో గతేడాదిలో కొత్తగా ఏర్పడిన ఎస్ఎంసి కమిటీ సభ్యుల పేర్లను స్పెషల్ ఆఫీసర్ నిర్లక్ష్యంగా బోర్డ్ మీద వదిలివేశారు. ఇప్పటికీ పాత ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, చైర్మన్, ఉప చైర్మన్ అన్న పేర్లతో పాటు బదిలీపై వెళ్లిన ఎంఈఓ, మండల ఏఈ, స్పెషల్ ఆఫీసర్ పేర్లు బోర్డు మీద అలాగే దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న కొత్తఎస్ఎంసి కమిటీ పేర్లు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ, స్పెషల్ ఆఫీసర్, మండల ఏఈ పేర్లు రాయకపోవడం పట్ల ప్రజలు స్పెషల్ ఆఫీసర్ పని తీరును తప్పు పట్టారు. కనీసం తన పేరును రాయకపోవడం పట్ల నిర్లక్ష్యం వైఖరికి నిదర్శనంగా మారిందని ప్రజలు వాపోయారు. సంబంధిత జిల్లా ఉన్నతఅధికారులు ప్రస్తుతం ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ చైర్మన్, ఉప చైర్మన్‌తో పాటు అధికారుల పేర్లను బోర్డుపై ఏర్పాటు చేస్తే సులభంగా గుర్తించవచ్చని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర – వెల్దుర్తి: మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో ఈ నెల 5న ఆది వారం అర్ధరాత్రి గ్యాస్ లీకైన అగ్ని ప్రమా దంలో ఒకే కుటుం బానికి చెందిన నలు గురు కాలిన గాయాలపాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురితో పాటు గర్భస్థ శిశువు మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, వడ్డెర సంఘం రాష్ట్ర అధక్షులు జె.తిరుపాల్బాబు, మండలం వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డె మహేష్ బాబు, నాయకులతో కలిసి ఆదివారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండ అనిల్ వద్దకు వెళ్లిన ఆయన వైద్యసేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తిరుపాల్ బ్బాబు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఒకరి తర్వాత ఒకరు వారం వ్యవధిలోనే మృతి చెందడం కలచి వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి హైదరా బాద్‌లోని నిమ్స్ వైద్యశాలకు తరలించి, ఆ బాలునికి మెరుగైన వైద్యం అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై గ్యాస్ ఏజెన్సీ వారు బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించ లేదన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరగపోతే వడ్డెరసంఘం తరపున పోరాటం తప్పదన్నారు. ఇప్పటికే ఆ కుటుంబ పెద్ద బండ నాగరాజు (40), చిన్నకుమారుడు చరణ్ (3), ఆరు నెలల గర్భిణీగా ఉన్న అతని భార్య బండ సువర్ణకు అబార్షన్ అయి కడుపులో ఉన్న ఆడ శిశువు గర్భంలోనే కన్నుమూసిందని, ఆ తర్వాత బండ సువర్ణ (32) సైతం చనిపోయిందన్నారు. మండల వడ్డెర సంఘం అధ్యర్థులు వడ్డె మహేష్, నాయకులు వడ్డె అశోక్ కుమార్, డోన్ అంజి, వెంకటేష్, శ్రీను, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రకోట పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర – నందవరం: వైసీపీ ఎమ్మిగనూరు తాలూకా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డికి నందవరం మండలం నుండి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. హాళహర్వి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, నందవరం గ్రామానికి చెందిన చుక్క మల్లేష్, లింగమూర్తి, ఒ.లక్ష్మన్న, బసవరాజు గౌడ్, నరసింహులు, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, నాగలదిన్నె గ్రామానికి చెందిన రాజేష్ శెట్టి, ఈరన్న శెట్టి, నడిపి రాముడు, రామాంజి నేయులు, రుద్రయ్య, కోటేకల్ చాంద్, ఉసెని గౌడ్, తదితరులు కలిసి భారీ ఎత్తున శాలువా, పూలమాల, బొకేలతో వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

సీటు సాధించిన క్రాంతిని సన్మానించిన నేతలు

విశాలాంధ్ర– ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ నందు నివాసం ఉండుచున్న ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్ ఎస్.రాజేష్ బాబు కూతురు ఎస్.క్రాంతి, 2025 నీట్ ఫలితాల్లో నెల్లూరు నగరంలో నారాయణ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవ సహాయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య, నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, ఉపాధ్యాయులు బి.జ్ఞాన ప్రకాష్‌లు ఆదివారం వారి గృహానికి వెళ్లి క్రాంతికి అభినందనలు తెలిపారు. ముందుగా శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ చిత్రపటంను అందజేశారు.

పీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఈ నెల 16న ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించ నున్న సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పరిశీలించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద సభ ప్రాంగణం ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభకు రానున్నారన్నారు. సభకు హాజరవడంతో పాటు వర్చువల్ విధానం ద్వారా వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇప్పటికే ఏర్పాట్లు అని కూడా దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు. ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతంగా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర– చిప్పగిరి: రోడ్డు ప్రమాదంలో కుమార్ స్వామి(35) అనే వ్యక్తి ఆదివారం మృతి చెందారు. బంధువులు మిత్రులు వివరాలు మేరకు చిప్పగిరి మండలం నంచర్ల గ్రామానికి చెందిన తంబల పార్వతమ్మ కుమారుడు కుమార్ స్వామి ప్రతిరోజు గ్రామము నుండి అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో ఉల్లిగడ్డలు వ్యాపారం చేసేవాడని శనివారము గుంతకల్లుకు వెళ్లిన కుమారస్వామి కసాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నమ్మ తోట సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని రోదించారు. కసాపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం కొరకు గుంటకల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

లైంగిక దాడికి పాల్పడ్డ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి

విశాలాంధ్ర–ఆలూరు: నియోజకవర్గంలోని హొళగుంద మండలం లో ఓ గ్రామానికి చెందిన విద్యార్థిపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పలువురు తెలిపిన వివరాల మేరకు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం చదువు తున్న విద్యార్థిని హొళగుందలోని తన బంధువుల ఇంట్లో ఉంటూ చదువుకుంటున్నట్లు సమాచారం. తన బంధువు హొళగుంద మండల ప్రభుత్వ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తు న్నాడు. ఆయన, తన భార్య ఇంట్లో లేని సమయంలో సదరు విద్యా ర్థినిపై లైంగిక దాడికి పాల్పడినట్లు సమాచారం. ఈ విషయం తెలుసు కున్న ఆయన భార్య మనస్తాపానికి గురై, పురుగులమందు సేవించి, ఆత్మహత్యాయత్నం చేసింది. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరు గైన చికిత్స కోసం ఆమెను బళ్లారికి తరలించగా, చికిత్స పొందుతు న్నారు. బాధిత విద్యార్థిని సైతం మనస్తాపానికి గురై తాను సైతం పురుగు మందు సేవించింది. గమనించిన బంధువులు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై స్థానిక ఎస్సైను వివరణ కోరగా, తమ దృష్టికి రాలేదని, తమకు ఎవ్వరూ పిర్యాదు చేయలేదని వెల్లడించారు.

ఉపాధ్యాయునిపై దాడి అమానుషం

విశాలాంధ్ర – ఆదోని రూరల్: పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్న లక్ష్యంతో విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులపై దాడి చేయడం అమానుషమని ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసీ సుంకన్న అన్నారు. ఆదివారం ఎస్టీయూ ఆదోని, కౌతాళం మండలాల ముఖ్య నాయకుల సమావేశం ఆదోనిలోని ఎస్టీయూ భవన్ నందు కౌతాళం మండల ఉపాధ్యక్షుడు అంజనయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎంసీ సుంకన్న హాజరై మాట్లాడుతూ ఇటీవల గోనెగండ్ల మండలం గాజులదిన్నె గ్రామం నందు బసవరాజు అనే ఉపాధ్యాయుడిపై విద్యార్థి తండ్రి రంగస్వామి దాడి చేయడం చాలా హేయమైన చర్య అని, ఇలాంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీయూ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. సమావేశంలో ఆదోని మండలం ఆర్థిక కార్యదర్శి షేక్షావలి, సీనియర్ నాయకులు సుధాకర్, వేణుగోపాల్, లక్ష్మన్న, రాజానాయక్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.